DD9 వార్త
తెలుగు దినపత్రిక
శుక్రవారం, నవంబర్ 28, 2025

## భద్రాద్రిలో "మేజర్" పంచాయతీ పోరు

- కాంగ్రెస్, టీఆర్ఎస్, టీడీపీజనసేన అభ్యర్థుల నామినేషన్ల హోరు
- భద్రాద్రి లో హీట్ పెంచుతున్న పంచాయతీ పోరు
- కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి నామినేషన్ వేసిన పూనెం కృష్ణం దొర
- ర్యాలీ గా వెళ్ళి నామినేషన్ లు దాఖలు చేసిన అభ్యర్థులు
- భద్రాద్రిలో నామినేషన్లు హోరు



9 లో



# దోచుకున్నోడికి దోచుకున్నంత.!



### అంతా కుమ్మక్కై అడవిని దోచేస్తున్నారా?

- అనుమతులు ఇచ్చారా.! అవినీతికి పాల్పడ్డారా..?
- ఏడు కిలోమీటర్ల మేర ఎన్ని చెట్లు నాశనం చేశారు
- గుత్తేదారులకు గులాంగిరి అవుతున్న అధికారులు
- పర్యావరణాన్ని పట్టించుకోని అటవీశాఖ
- కలెక్టర్ ఆదేశాలు ఉంటే మీడియాకు చూపించాలి..
- ఎవరి ప్రయోజనాలకు దారి నిర్మాణం చేపట్టారు..
- ప్రిన్సిపల్ చీఫ్ కన్వర్జేరేటర్ ఆఫ్ ఫారెస్ట్ దృష్టి సారించాలి
- కలెక్టర్ ఆదేశాలు ఉన్నాయంటూ పుకార్లు..?

2 లో

అడవి ప్రాంతాలు ఇప్పుడు మాఫీయాల అడ్డాగా మారుతున్నాయా..? ప్రజల సంపదైన అరణ్యాన్ని నిర్మాణాల పేరుతో నిర్దాక్షిణ్యంగా నరికి వేస్తున్న వైనం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. ఏడు కిలోమీటర్ల మేర అడవిని పూర్తిగా బోసిగా మార్చిన ఈ ఘటన వెనుక ఎవరి అనుమతులు ఉన్నాయో ఇప్పటికీ స్పష్టత లేదు. అధికారిక ఉత్తర్వులు లేకుండానే చెట్లను నరికి, భారీ యంత్రాలతో రహదారి పేరుతో అటవీ సంపదను తుడిచిపెడుతున్నారన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. అడవులను కాపాడాల్సిన బాధ్యత కలిగిన అధికారులు గుత్తేదారులకు అనుకూలంగా వ్యవహరిస్తున్నారా అనే సందేహాలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. చెట్ల నరికివేత, నేలతలంబులు, అడవి జీవుల నివాసాల విధ్వంసం జరుగుతున్నా పట్టించుకునే నాథుడు లేని పరిస్థితి నెలకొంది. ఎన్ని విలువైన వృక్షజాతులు నాశనం అయ్యాయో, ఎన్ని అరుదైన జంతుజాతుల జీవన ప్రాంతాలు సమాధి అయ్యాయో అధికారిక లెక్కలు కూడా లేవు. కలెక్టర్ స్థాయి నుంచి తగిన అనుమతులు ఉన్నాయన్న వాదనలు ఒకవైపు వినిపిస్తుండగా, అవే ఉత్తర్వులను బహిర్గతం చేయడంలో తీవ్ర వెనుకడుగు కనిపిస్తోంది. నిజంగా అనుమతులు ఉంటే ప్రజలకు, మీడియాకు స్పష్టంగా చూపించాల్సిన అవసరం ఉంది. కానీ మౌనం మాత్రం అనేక అనుమానాలకు తావిస్తోంది. ఇదంతా చూస్తుంటే వ్యవస్థలోనే పెద్దస్థాయి కుమ్మక్కు జరిగిందా అన్న సందేహాలు బలపడుతున్నాయి.

- మణుగూరు, డీడీ 9 వార్త :

## మహా మేడారం జాతరను విజయవంతం చేద్దాం

- చెడు వ్యసనాల అలవాట్లపై అవగాహన సదస్సులు
- పశువుల అక్రమ రవాణాలను నిలిపివేస్తాం
- జిల్లా ఎస్పీ సుధీర్ రామనాథ్ కేకన్

4 లో



## వద్దు రో నాయన.. ఈ ఇసుక ర్యాంపు

- రిలే నిరాహార దీక్షలు చేపట్టిన మొరవానిగూడెం గ్రామపంచాయతీ ప్రజలు
- పర్యావరణాన్ని కాపాడండి, రైతులను రక్షించండి
- ఇసుక లారీలు నడిస్తే ఈ దారి, రైతుల మెడకు ఉరి
- ధనార్జన మీదేనా మీ ధ్యాస, పట్టదా మీకు రైతుల గోస
- పర్యావరణాన్ని, భూగర్భ జలాలను కాపాడాలని పిలుపు

8 లో

### ఏటూరు నాగారం నుండి
## బీఆర్ఎస్ అభ్యర్థిగా కాకులమర్రి శ్రీలత

- శుక్రవారం ఉదయం 9 గంటలకు నామినేషన్
- మేజర్ పంచాయితీ పై బీఆర్ఎస్ గురి
- అందుకే రంగంలోకి లక్ష్మణ్ బాబు సతీమణి
- గెలుపు ఖాయం అంటున్న ఆ పార్టీ శ్రేణులు
- నామినేషన్ వేయకముందే మొదలైన గెలుపుత్సాహం
- అభ్యర్థి ఎంపికతో బిఆర్ఎస్ లో సందడి వాతావరణం

2 లో

ములుగు,నవంబర్ 28,(డిడి9 వార్త)

స్థానిక మేజర్ పంచాయితీపై బిఆర్ఎస్ పార్టీ తన దృష్టిని మరింత పదిలం చేస్తోంది. ఆ వ్యూహంలో భాగంగానే ములుగు జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు సతీమణి శ్రీలతను రంగంలోకి దింపినట్లు తెలిస్తుంది .



# దోచుకున్నోడికి దోచుకున్నంత.!

## అంతా కుమ్మక్కై అడవిని దోచేస్తున్నారా



- అనుమతులు ఇచ్చారా.! అవినీతికి పాల్పడ్డారా..?
- ఏడు కిలోమీటర్ల మేర ఎన్ని చెట్లు నాశనం చేశారు
- గుత్తేదారులకు గులాంగిరి అవుతున్న అధికారులు
- పర్యావరణాన్ని పట్టించుకోని అటవీశాఖ
- కలెక్టర్ ఆదేశాలు ఉంటే మీడియాకు చూపించాలి..
- ఎవరి ప్రయోజనాలకు దారి నిర్మాణం చేపట్టారు..
- ప్రిన్సిపల్ చీఫ్ కన్వర్జేరేటర్ ఆఫ్ ఫారెస్ట్ దృష్టి సారించాలి
- కలెక్టర్ ఆదేశాలు ఉన్నాయంటూ పుకార్లు..?

**మణుగూరు, డీడీ 9 వార్త :** మణుగూరు రాయిగూడెం నుండి గుట్ట మల్లారం పంచాయతీ వరకు చెట్లు తొలగించి అక్రమ నిర్మాణం చేపడుతున్నారని వార్తలు రాస్తున్న వారిపై స్థానికంగా ఉన్న ఫారెస్ట్ అధికారులు ఎటువంటి ఆధారాలు చూపడం లేదు. ఒకవేళ కలెక్టర్ నుండి అనుమతులు ఉంటే అవి మీడియాకు సమర్పించాల్సిన జవాబుదారి తనం అధికారులకు ఉంటుంది. అలా కాకుండా అధికారుల ఆఫీసుకు పోతే కనబడరు ఫోన్ చేస్తే స్పందించరు దీన్ని మీడియా ఏ విధంగా అర్థం చేసుకోవాలి.? తప్పు జరిగిందన్న లేక సర్దుకుపోతున్నారన్న.! వారి విధేయతకే వదిలేస్తున్నాం. అడవి భూముల గుండా కొత్త రహదారులు ఆ మార్గాల్లో రోజూ పదుల సంఖ్యలో ఇసుక లారీలు కానీ అధికారిక అనుమతుల జాడ మాత్రం ఇంతవరకు ఎక్కడ కనిపించడంలేదు. ఫారెస్ట్ కన్సర్వేషన్ యాక్ట్ 1980 ప్రకారం కేంద్రమంత్రి స్థాయి అనుమతి తప్పనిసరి అయినా, కొన్ని ప్రాంతాల్లో ఈ నిబంధనలను పూర్తిగా పక్కన పెట్టినట్టు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఫారెస్ట్ క్లియరెన్స్ (స్టేజ్-1, స్టేజ్-2), పర్యావరణ అనుమతులు లేకుండానే రాత్రివేళల్లో అక్రమ రవాణా జరుగుతున్నట్టు విశ్వసనీయ సమాచారం. దీని వెనుక “ఇసుక మాఫియా” వ్యవస్థబద్ధంగా పనిచేస్తోందనే అనుమానాలు బలపడుతున్నాయి. చట్ట ప్రకారం ఏ అధికారికి స్వతంత్రంగా అడవి భూమిని రవాణా మార్గంగా ప్రకటించే హక్కు లేదు. అయినా కొన్ని జిల్లాల్లో అధికారుల మౌనం ఇప్పుడు అనేక అనుమానాలకు తావిస్తోంది. నిబంధనలు ఉల్లంఘించిన కేసుల్లో కలెక్టర్ పై కూడా బాధ్యత తప్పదని న్యాయ నిపుణులు స్పష్టం చేస్తున్నారు. అక్రమాలకు ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా సహకరిస్తే విజిలెన్స్ కేసులు, న్యాయ విచారణలు తప్పవని హెచ్చరిస్తున్నారు.

### ఒక్కో బొగు లారీపై రూ. 200 వసూలు..!

మణుగూరులో అటవీ అధికారుల అక్రమ దందా ఒకసారి బయటపడింది. మణుగూరు పట్టణంలో అటవీ శాఖ అధికారుల దౌర్జన్య వసూళ్లు కలకలం రేపుతున్నాయి. సింగరేణి బొగ్గు లారీలను అడ్డగించి “ఫారెస్ట్ పర్మిట్ ఫీజు” పేరిట అధికారిక ఉత్తర్వులు లేకుండానే ఒక్కో లారీ నుంచి రూ.200 చొప్పున బలవంతంగా వసూలు చేసిన ఘటన స్థానికంగా తీవ్ర ఆగ్రహాన్ని రగిలించింది. ఇసుక లారీల పేరుతో అడవి మార్గాల్లో అక్రమ రహదారులు వేసిన వేళ మౌనంగా ఉన్న అటవీ అధికారులు, తాజాగా బొగ్గు లారీలపై కన్నేసి అక్రమ ఆదాయ మార్గాలు అనుసరిస్తున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. గురువారం మణుగూరు జీఎం కార్యాలయం సమీపంలో అటవీ శాఖ సిబ్బంది డబ్బులు వసూలు చేశారనే సమాచారంతో లారీ యజమానులు పోలీసులను ఆశ్రయించారు. ఈ వ్యవహారం పై స్పందించిన అటవీ శాఖ డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసర్ (డీఎఫ్ వో), లారీల వద్ద నుంచి డబ్బులు వసూలు చేస్తున్న విషయం నా దృష్టికి రాలేదని, ఫిర్యాదు అందితే విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకుంటాం అని తెలిపారు.








## ఏటూరు నాగారం నుండి

# బీఆర్ఎస్ అభ్యర్థిగా కాకులమర్రి శ్రీలత

- శుక్రవారం ఉదయం 9 గంటలకు నామినేషన్
- మేజర్ పంచాయితీ పై బీఆర్ఎస్ గురి
- అందుకే రంగంలోకి లక్ష్మణ్ బాబు సతీమణి
- గెలుపు ఖాయం అంటున్న ఆ పార్టీ శ్రేణులు
- నామినేషన్ వేయకముందే మొదలైన గెలుపుత్సాహం
- అభ్యర్థి ఎంపికతో బిఆర్ఎస్ లో సందడి వాతావరణం

**ములుగు,నవంబర్ 28,(డిడి9 వార్త)** లక్ష్మణ్ బాబు ములుగు జిల్లా వ్యాప్తంగా మంచి పేరు, ప్రఖ్యాతులు సంపాదించిన నాయకుడు. పార్టీ కార్యకర్తలు, పేద ప్రజలు, ఎవరైనా సహాయం కోసం వస్తే “కాదు” అన్న సందర్భం లేకుండా చేతనైనంత చేయి అందించే వ్యక్తిత్వం ఆయనది. ప్రజల్లో ఉన్న ఆ నమ్మకం, నాయకత్వంపై ఉన్న విశ్వాసమే ఈసారి శ్రీలతకు బలమైన అడ్డుకట్టగా మారనుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఎమ్మెల్యే స్థాయి ఎన్నికల్లో పెట్టేటువంటి బలమైన, ప్రజాదరణ గల అభ్యర్థులను సర్పంచ్ పదవికి బిఆర్ఎస్ ఎంపిక చేయడంతో ఏటూరు నాగారం రాజకీయాలు మరింత రసవత్తరంగా మారాయి. సాధారణంగా గ్రామస్థాయి ఎన్నికల్లో కనిపించని తీవ్రత, పోటీ, వ్యూహాలు ఈసారి రంగంలోకి దిగుతున్నాయి.

వాస్తవానికి, పంచాయితీ ఎన్నికలను సాధారణ రాజకీయ పోటీగా కాకుండా, రాబోయే అసెంబ్లీ ఎన్నికల దిశగా పరీక్షగా బిఆర్ఎస్ పార్టీ తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. అందుకే ప్రజల్లో మంచి పేరు, బలమైన నెట్వర్క్, సేవా భావంతో నిలిచిన లక్ష్మణ్ బాబు కుటుంబం నుంచి శ్రీలతను ముందుకు తీసుకువచ్చారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. అభ్యర్థులను ఎంపిక చేసే కీలక నేతగా వ్యవహరించే వ్యక్తి స్వయంగా తన కుటుంబ సభ్యురాలిని రంగంలోకి దింపడం వెనుక కూడా ప్రత్యేక రాజకీయ లెక్కలున్నట్లు తెలుస్తోంది. “చిన్న పామునైనా పెద్ద కర్రతో కొట్టాలి” అన్న నానుడి సామెత ఇక్కడి రాజకీయ సమీకరణలను బిఆర్ఎస్ అత్యంత సీరియస్‌గా తీసుకుంటున్నట్టు స్పష్టమవుతోంది.ఏటూర్ నాగారం డివిజన్‌లో సర్పంచ్ పదవి అంటే చిన్న స్థాయి కాదు... ఇక్కడ సర్పంచ్ అంటే ఎంఎల్ఏతో సమానం. అంత పెద్ద పంచాయితీకి రాజకీయ ప్రభావం, ఓటు బ్యాంకు, ఆధిపత్యం అన్నీ ఇమిడి ఉన్నాయి. అందుకే ఈ పదవిని సాధించేందుకు పార్టీ అధిష్టానం వరకూ దృష్టి వెళ్లినట్టు తెలుస్తోంది.అధిష్టానం ఖచ్చితంగా లక్ష్మణబాబు అయితేనే కరెక్ట్ అని భావించి ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది సాక్షాత్తు కేటీఆర్ లక్ష్మణ్ బాబు కి ఫోన్ చేసి శ్రీదేవి నియమించామని సూచించినట్టు బిఆర్ఎస్ వర్గాల్లో జోరుగా ప్రచారం నడుస్తోంది. దీనితో ఈ ఎన్నిక సాధారణ సర్పంచ్ ఎలక్షన్ కాదని, పెద్ద నాయకులు వరకు పట్టుదలగా ఉన్న పోరు అవుతుందనే సంకేతాలు రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారాయి. గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు ప్రభావం చూపగల అభ్యర్థిని నిలబెట్టడం ద్వారా బిఆర్ఎస్ ఈసారి పంచాయితీని తమ బలమైన కోటగా మార్చాలనే లక్ష్యంతో ఉందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. మరోవైపు, శ్రీలత అభ్యర్థిత్వంతో గులాబీ శ్రేణుల్లో ఉత్సాహం దట్టమవుతుండగా, ప్రతిపక్షాల్లో మాత్రం ఆందోళన కనిపిస్తోంది. ఈ మేరకు శుక్రవారం ఉదయం



9 గంటలకు నామినేషన్ దాఖలు చేయనున్నట్టు బిఆర్ఎస్ పార్టీ మండల కమిటీ అధ్యక్షులు గడదాసు సునీల్ కుమార్,బిఆర్ఎస్ ఏటూరు నాగారం పట్టణ అధ్యక్షులు ఎండి ఖాజా పాషా గురువారం ఒక ప్రకటనలో తెలిపారు .ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు ఏటూరు నాగారం గ్రామంలోని బీఆర్ఎస్ కుటుంబ సభ్యులు, లక్ష్మణ్ బాబు అభిమానులు,పార్టీ ముఖ్య నాయకులు,కార్యకర్తలు,మహిళలు, గ్రామ యువకులు ఓడవాడ నుండి భారీ ర్యాలీగా తరలి రావాలని పిలుపునిచ్చారు. గ్రామ పంచాయితీ ఆవరణలో జరిగే నామినేషన్ కార్యక్రమానికి అధిక సంఖ్యలో హాజరై పార్టీ శక్తి, ఐక్యతను ప్రదర్శించాలని కోరారు

## లోన్ ఇప్పిస్తానని మోసం: మోసగాడి ఇంటి ముందు

# పెట్రోల్ బాటిల్‌తో బాధితుల తీవ్ర నిరసన!

**అశ్వాపురం నవంబర్ 27 (డిడి9 వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండల కేంద్రంలో తీవ్ర ఉద్రిక్తత చోటు చేసుకుంది. లోన్లు ఇప్పిస్తానని నమ్మించి డబ్బులు వసూలు చేసి మోసం చేసిన వ్యక్తి ఇంటి ముందు బాధితులు గురువారం ఉదయం పెట్రోల్ బాటిల్‌తో నిరసన వ్యక్తం చేశారు. తాము మోసపోయిన డబ్బులు తిరిగి ఇవ్వకపోతే ఆత్మహత్య చేసుకుంటామని హెచ్చరించడంతో పరిస్థితి విషమించింది.వివరాల్లోకి వెళితే, అశ్వాపురం మండలం గోపాలపురం గ్రామానికి చెందిన తాటి భూదేవమ్మ, పాయం ధనలక్ష్మి, అలాగే బూర్గంపాడు మండలం ఇరవండి గ్రామానికి చెందిన కనితి లలితకు 'ట్రైకార్' మరియు 'దళిత



బంధు' పథకాల కింద లోన్లు ఇప్పిస్తానని అశ్వాపురం మండల కేంద్రానికి చెందిన ఓ వ్యక్తి డబ్బులు వసూలు చేశాడు. అదేవిధంగా, పాల్వంచ మండలానికి చెందిన చల్ల రామ చంద్రంకు ట్రాక్టర్ లోన్ ఇప్పిస్తానని చెప్పి అతని వద్ద కూడా డబ్బు తీసుకున్నాడు. లోన్లు ఇప్పించకుండా, తీసుకున్న డబ్బులు కూడా తిరిగి ఇవ్వకుండా సదరు వ్యక్తి మోసం చేయడంతో విసిగిపోయిన బాధితులు నేడు (గురువారం) ఉదయం అతని ఇంటి ముందు బైఠాయించారు. పెట్రోల్ బాటిల్ చేతబట్టి, "మా డబ్బులు మాకు తిరిగి ఇవ్వకపోతే, ఇక్కడే పెట్రోల్ పోసుకొని చచ్చిపోతాం" అని నినాదాలు చేస్తూ తీవ్ర నిరసన వ్యక్తం చేశారు.

సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్నారు. పరిస్థితిని చక్కదిద్దేందుకు ప్రయత్నించిన పోలీసులు, బాధితులకు నచ్చజెప్పి, ఎలాంటి అఘాయిత్యం జరగకుండా వారిని అదుపులోకి తీసుకుని తదుపరి చర్యల నిమిత్తం పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది.

# గ్రామపంచాయతీ ఎన్నికలలో ఎస్సీ, ఎస్టీలకు సమానంగా రిజర్వేషన్లు కల్పించాలి

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

రాష్ట్రవ్యాప్తంగా ఇప్పుడు జరగబోయే గ్రామ సర్పంచ్ ఎన్నికలలో ఎస్సీ, ఎస్టీలకు 2024 జనాభా లెక్కల ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం ( కెవిపిఎస్) ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి రత్నం ప్రవీణ్ కోరారు. కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం రాష్ట్ర కమిటీ సమావేశాల్లో ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి రాష్ట్ర కమిటీ సభ్యులు రత్నం ప్రవీణ్ పాల్గొని మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఎన్నికలలో ఎస్సీలకు 2011 జనాభా లెక్కల ప్రకారం రిజర్వేషన్లు కల్పించారని, కానీ 20112025 ఈ మధ్యకాలంలో వారి జనాభా పెరిగి అనేక వేల మంది యువత కొత్తగా ఓటు హక్కు పొందారని ఎస్సీ ఎస్టీల జనాభా దామాషా ప్రకారం రిజర్వే




షన్లు కల్పించాలని, 2011 జనాభా లెక్కల ప్రకారం కేటాయిస్తే వారికి జనాభాకు అనుగుణంగా రిజర్వేషన్లు రాక రాజకీయ రంగంలో కూడా వారి వెనుకబడిపోయి వివక్షతకు గురయ్యే ప్రమాదం ఉందని ఇప్పటికే ఈ ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రైవేటీకరణ విధానాల వలన విద్య, ఉద్యోగ రంగాల్లో రిజర్వేషన్లు కోల్పోయి బ్రతకడానికి చాలా ఇబ్బందులు పడుతున్న వారికి ఇప్పుడు ఈ రిజర్వేషన్ విధానం వల్ల రాజకీయ రంగంలో కూడా అవకాశాలు కోల్పోతారని, భారత రాజ్యాంగంలో కూడా ఎస్సీ ఎస్టీలకు వారి జనాభాకనుగుణంగా రిజర్వేషన్లు కల్పించి, సీట్లు కేటాయించాలని ఉందని, అలాగే ప్రభుత్వాలు అన్ని కులాల వారిని సమానంగా గౌరవించాలని రాజ్యాంగంలో పొందుపరిచారని అయినా నేటి పాలకులు అవేమీ పట్టించుకోకుండా బీసీలకు 2024 జనాభా లెక్కల ప్రకారం గ్రామపంచాయతీ ఎన్నికలలో రిజర్వేషన్లు కల్పించి, ఎస్సీ, ఎస్టీలకు మాత్రం 2011 జనాభా లెక్కల ప్రకారం రిజర్వేషన్లు కేటాయించడం అంటే ముమ్మాటికి వారిని అవమానించడమేనని, ఇది రాజ్యాంగ స్ఫూర్తికి పూర్తి వ్యతిరేకమైన చర్య, రాజ్యాంగ విరుద్ధమైనదని వెంటనే ఈ పంచాయతీ ఎన్నికల రిజర్వేషన్లను సవరించి రాష్ట్రవ్యాప్తంగా మరియు ములుగు జిల్లాలో కూడా ఎస్సీ, ఎస్టీలకు 2011 జనాభా లెక్కల ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని లేనిచో కెవిపిఎస్ ఆధ్వర్యంలో పోరాటాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ రాష్ట్ర జిల్లా నాయకులు పాల్గొన్నారు.

## పస్రా సర్పంచ్ అభ్యర్థిగా లావుడ్య

# అరుణ రామచందర్‌కి బీఆర్ఎస్ అధికారిక ఆమోదం

**గోవిందరావుపేట,నవంబర్ 27 డి డి 9 వార్త**

మండల పరిధిలోని పస్రా గ్రామపంచాయతీ బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా లావుడ్య అరుణ రామచందర్ ఎంపిక అయ్యారు. పస్రా లో గురువారం నిర్వహించిన సమావేశంలో జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్ బాబు, జిల్లా ఇన్‌ఛార్జ్ బడే నాగజ్యోతి ఆదేశాల మేరకు మాజీ ఎంపీపీ సూడి శ్రీనివాస్ రెడ్డి,మండల అధ్యక్షులు లకావత్ నరసింహ నాయక్, అధికారికంగా అభ్యర్థిత్వాన్ని ప్రకటించారు.గ్రామంలోని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, ఉద్యమకారులు, పార్టీ శ్రేణుల సమక్షంలో జరిగిన ఈ సమావేశంలో కార్యకర్తలకు కీలక మార్గదర్శకాలు అందించారు.

మాజీ ఎంపీపీ సూడి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ—గత రెండు సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో గ్రామపంచాయతీ వ్యవస్థ పూర్తిగా కుంచించుకుపోయిందని విమర్శించారు. కేసీఆర్ హయాంలో గ్రామాలు పొందిన అభివృద్ధి—హరితహారం, సీసీ రోడ్లు, డ్రైనేజీలు, కంపోస్ట్ షెడ్లు, పల్లె ప్రకృతి వనం, స్మశాన వాటికలు, గ్రామీణ క్రీడా వేదికలు—అందరి కళ్ల ముందే ఉన్నాయని గుర్తుచేశారు. అభివృద్ధి కొనసాగాలంటే గోవిందరావుపేట మండలంలోని 18 గ్రామపంచాయతీల్లో బీఆర్ఎస్ గెలుపు చాలా అవసరమని చెప్పారు.అలాగే సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన 6 గ్యారంటీలు, 420 హామీలలో ఒక్కటి కూడా అమలు పరచలేకపోయారని, అభివృద్ధిని విస్మరించి ఢిల్లీ కక్ష్యలో తిరిగే 'చేతకాని ప్రభుత్వం'గా వ్యవహరిస్తోందని తీవ్ర విమర్శలు గుప్పించారు.“ఈ ఎన్నికల్లో ప్రతి గ్రామంలో గులాబీ జెండా ఎగరవేయాలి. బీఆర్ఎస్‌కే ప్రజల మద్దతు ఎంతో అవసరం” అని నాయకులు పిలుపునిచ్చారు.

సమావేశంలో గోవిందరావుపేట సోషల్ మీడియా కన్వీనర్, కీలక నాయకులు, సీనియర్ కార్యకర్తలు, ఉద్యమకారులు పాల్గొన్నారు.



# జిల్లా పరిధిలో పోలీస్ యాక్ట్ అమలు

**భూపాలపల్లి నవంబర్ 27 ( డిడి 9వార్త )**



జిల్లాలో శాంతి భద్రతలను కాపాడేందుకు పోలీస్ యాక్ట్ - 1861 నిబంధనలు (నవంబర్ 1 నుండి 30 వరకు) అమలులో ఉంటాయని ఎస్పీ శిరిశెట్టి సంకీర్త్ గురువారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. పోలీసు అధికారుల ముందస్తు అనుమతి లేకుండా ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్‌లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదన్నారు. నిబంధనలకు విరుద్ధంగా డీజే సౌండ్ సిస్టమ్ వినియోగించరాదని, శాంతి భద్రతలకు భంగం కలిగించే, ప్రభుత్వ ఆస్తులకు నష్టం కలిగించే చట్ట వ్యతిరేక చర్యలు చేపట్టరాదని అన్నారు . జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం పోలీసులు నిరంతరం శ్రమిస్తున్న నేపథ్యంలో, ప్రజలు పోలీసులకు సంపూర్ణ సహకారం అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## మలిదశ ఉద్యమ కారుడి

# పార్థివ దేహానికి నివాళులు

- **ములుగు జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు**
- **కాకులమర్రి లక్ష్మణ్ బాబు**
- **ములుగు నియోజకవర్గ ఇన్చార్జి బడే నాగజ్యోతి**



**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీఎంపీటీసీ, వంగల విద్యాసాగర్ అనారోగ్య కారణాల చేత ఈరోజు ఉదయం మృతి చెందారు. వారి పార్థివ దేహానికి పూలమాలలు వేసి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపిన ములుగు జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు, మరియు ములుగు నియోజకవర్గ ఇన్చార్జి బడే నాగజ్యోతి, వారి వెంట బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# తెలుగుదేశం పార్టీ బలపర్చిన సర్పంచ్ నామినేషన్ వేసిన అభ్యర్థి చందా ఉమ...

**పినపాక/ కరకగూడెం నవంబర్ 27 డి డి 9 వార్త ..**

కరకగూడెం మండలంలో చిరుమళ్ళ పంచాయితీ నుండి తెలుగుదేశం పార్టీ బలపర్చిన సర్పంచ్ గా నామినేషన్ వేసిన. ఆ భ్యర్థి చందా ఉమా,వారు మాట్లాడుతూ.ఒకప్పుడు చందా నరసింహారావు గారి తెలుగుదేశం పార్టీలో ఉండి సర్పంచిగా ఎన్నికై ఈ ప్రాంత ప్రజలకు గుండెల్లో నిలిచినటువంటి వ్యక్తి వారి మరణానంతరం వారి తనయుడు చందా మధు , అదే టిడిపి జెండా పట్టుకుని వాళ్ల నాన్నగారి బాటలోనే కొనసాగుతూ ప్రజా సమస్యల మీద పోరాడుతూ ప్రజల అభిమానం చూరగొన్న నాయకుడు చందా మధు ,అయితే చిరు మల్ల గ్రామ పంచాయితీ సర్పంచ్ రిజర్వేషన్ ఎస్టీ మహిళకు కేటాయించడంతో వారి సతీమణి ఉమా గారిని సర్పంచ్ అభ్యర్థిగా నిలబెట్టి నామినేషన్ వేసి ప్రజాసేవ చేయుటకు ప్రజా ఆశీర్వాదం కోసం ప్రజల్లోకి వెళుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, సిరి శెట్టి కమలాకర్ ,చందా అశోక్, కుమార్, జగపతి, వెంకన్న తదితర టిడిపి నాయకులు పాల్గొన్నారు...



## కలెక్టర్ ను కలిసిన పంచాయితీ ఎన్నికల పరిశీలకుడు



**భూపాలపల్లి నవంబరు 27 ( డిడి 9 వార్త )**

పంచాయతీ ఎన్నికల సాధారణ పరిశీలకుడు టీజీఎంఎస్ఐడీసీ మేనేజింగ్ డైరెక్టర్ ఫణింద్ర రెడ్డి గురువారం నాడు ఐడిఓసి కార్యాలయంలో కలెక్టర్ రాహుల్ శర్మను మర్యాద పూర్వకంగా కలిశాడు. ఈ సందర్భంగా జిల్లాలో జరుగునున్న గ్రామ పంచాయతీ ఎన్నికల ఏర్పాట్లు, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలు, పోలింగ్ నిర్వహణకు తీసుకుంటున్న ముందస్తు చర్యలపై చర్చించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ, రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేపడుతున్నామని, ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి లోపాలు లేకుండా సక్రమంగా నిర్వహిస్తామని తెలిపారు.

## రైతుల సంక్షేమానికి కొత్త విత్తన బిల్లు

- **ములుగు జాయింట్ కలెక్టర్ మహేందర్ జి**

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

రైతులు, విత్తన వ్యాపారులు, ఉత్పత్తిదారులు, నర్సరీల యజమానులు, ఇతర వాటదారుల నుండి కొత్త విత్తన బిల్లు2025 ముసాయిదాపై అభిప్రాయాలను సేకరించడం జరిగినదని అదనపు కలెక్టర్ రెవిన్యూ సిహెచ్ మహేందర్ జి తెలిపారు. గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సి.హెచ్. మహేందర్ కొత్త విత్తన బిల్లు2025 ముసాయిదాపై జిల్లా స్థాయి సంప్రదింపుల సమావేశం, విస్తృత సేకరణ ములుగు జిల్లా లో రైతులు, విత్తన డీలర్లు, విత్తన ఉత్పత్తిదారులు, అన్ని సంబంధిత వర్గాలతో సంప్రదింపుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కొత్త విత్తన బిల్లు2025 లోని సెక్షన్లు మరియు క్లాసులు, విత్తన చట్టం 1966 లోని లోపాలు మరియు కొత్త విత్తన చట్టం 2025 లోని లక్ష్యాలు ప్రతి అంశంపై కూలంకషంగా చర్చించారు. ఈ సందర్భంగా హాజరైన రైతులు, విత్తన వ్యాపారులు, విత్తన ఉత్పత్తిదారులు, నర్సరీల యజమానులు, ఇతర వాటదారులు బిల్లులోని ప్రతి క్లాజ్‌పై తమ సూచనలు అభిప్రాయాలను తెలియజేశారు. ఈ సమావేశం లో జిల్లా వ్యవసాయ అధికారి సురేష్ కుమార్, అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్, ఏటూరునాగారం అవినాష్ వర్మ, జిల్లాలోని అన్ని మండలాల మండల వ్యవసాయ అధికారులుపాల్గొన్నారు.



## జిల్లా ఎస్పీని కలిసిన టిఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

ములుగు జిల్లా ఎస్పీగా పదవీ బాధ్యతలు* స్వీకరించిన శ్రీ సుధీర్ రామ్నాథ్ కేకన్ ఐపీఎస్ ని టీఎన్జీవోస్ యూనియన్ ములుగు జిల్లా అధ్యక్షులు పోలురాజు ఆధ్వర్యంలో ఈరోజు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఉద్యోగులకు ఎలాంటి సమస్య వచ్చినా అండుబాటులో ఉండి త్వరగా పరిష్కరించాలని, మహిళా ఉద్యోగులకు రక్షణగా నిలబడాలని కోరడం జరిగింది. ఎస్పీ గారు స్పందిస్తూ ఎలాంటి సమస్య వచ్చిన తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మేడి చైతన్య, రాష్ట్ర కమిటీ సభ్యులు భూక్య లాల్ నాయక్, ఉపాధ్యక్షులు టి ప్రదీప్, పిన్నా మహేందర్, జాయింట్ సెక్రటరీ పి. శ్రీవాణి, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎం. చంద్ర శేఖర్, పబ్లిసిటీ సెక్రటరీ ఎం. పరం సింగ్ మొదలగువారు పాల్గొన్నారు.

## ఘనంగా శివరాం ఉద్యోగ విరమణ కార్యక్రమం

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**



ప్రాథమిక పాఠశాల నల్లగుంటలో ఎల్ ఎఫ్ ఎల్ ప్రధాన ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న పాడ్య సుశీల శివరాం ఉద్యోగ విరమణ సన్మానోత్సవం కార్యక్రమానికి ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురా లు టి. సంధ్యారాణి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా... బి .జవహర్ లాల్ ,అసిస్టెంట్ డైరెక్టర్ సిపిఓ, ములుగు డిప్యూటీ సీఈఓ ఎం రాజు లు హాజరై మాట్లాడుతూ... గత 36 సంవత్సరాలుగా ఉపాధ్యాయ వృత్తిలో పనిచేసి ఇటీవల పదవి విరమణ పొందుతున్న మా మిత్రుడు శివరాం కి శుభాకాంక్షలు తెలియజేస్తూ మరి ఆయనే ఎంతోమంది విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పినారు. అట్టి విద్యార్థులు వివిధ ప్రాంతాలలో ఉద్యోగ ఉపాధ్యాయులుగా తయారు చేసినటువంటి ఉపాధ్యాయుడని వారు కొనియాడారు. ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు శివరాంని ఆదర్శంగా తీసుకొని పనిచేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో టి ప్రభాకర్ ఎంఈఓ వెంకటాపూర్, తిరుపతి ఎంఈఓ ములుగు, ప్రధానోపాధ్యాయురాలు భాగ్యలక్ష్మి, తెలంగాణ టీచర్స్ యూనియన్ ,ములుగు జిల్లా అధ్యక్షులు, మొహమ్మద్ సర్వర్ అహ్మద్ ,వివిధ సంఘాల జిల్లా బాధ్యులు హట్కర్ సమ్మయ్య, జనగాం బాబురావు, పద్మాకర్ రెడ్డి, బండి సురేష్, నర్సింగాపూర్ ఉపాధ్యాయులు మాదాసు సుమన్, నల్ల గుంట ఉపాధ్యాయుడు ముద్దమల్ల నరసింహస్వామి,విశ్రాంత ఉపాధ్యాయుడు వేల్పుగొండ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## టీఎస్ జేయు నేతల పరామర్శ

**భూపాలపల్లి నవంబర్ 27 ( డిడి 9 వార్త )**

తెలంగాణ స్టేట్ జర్నలిస్టు యూనియన్ (టిఎస్ జేయు) రాష్ట్ర ఆర్గనైజేషన్ సెక్రటరీ పావుశెట్టి శ్రీనివాస్ తండ్రి సాంబయ్య అనారోగ్యం బారిన పడి చికిత్స పొందగా బాధిత కుటుంబాన్ని టిఎస్ జేయు యూనియన్ నాయకులు గురువారం నాడు పరామర్శించారు. పావుశెట్టి సాంబయ్య ఇటీవల అనారోగ్యానికి గురికాగా హైదరాబాదులోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటికి తిరిగి వచ్చారు. ఈ విషయం తెలుసుకున్న టీఎస్ జేయు నాయకులు సాంబయ్యను పరామర్శించి, అనారోగ్యానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పండ్లు పంపిణీ చేసి ఆయనకు మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమం లో తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ స్టేట్ జాయింట్ సెక్రటరి తడుక సుధాకర్, జిల్లా అధ్యక్షుడు ఎడ్ల సంతోష్, ప్రధానకార్యదర్శి దొమ్మటి రవీందర్, జిల్లా ఉపాధ్యక్షుడు గట్టు రవీందర్, సంయుక్త కార్యదర్శిక కడపాక రవి, సహాయ కార్యదర్శి క్యాతం వెంకటేష్, కనుకుల దేవేందర్, సంగెం శేఖర్ నాని, తదితరులు పాల్గొన్నారు.



## మహా మేడారం జాతరను సమన్వయంతో విజయవంతం చేద్దాం

- **చెడు వ్యసనాల అలవాట్లపై అవగాహన సదస్సులు**
- **పశువుల అక్రమ రవాణాలను నిలిపివేస్తాం**
- **జిల్లా ఎస్పీ సుధీర్ రామనాథ్ కేకన్**



**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

వచ్చే సంవత్సరం జనవరి 28 నుండి 31వ తేదీ వరకు జరగనున్న మహా మేడారం జాతరను పాత్రికేయులు, పోలీస్ సిబ్బంది, జిల్లా యంత్రాంగంతో కలసి సమన్వయంగా విజయవంతం చేద్దామని జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ అన్నారు. గత జాతర సందర్భంగా జరిగిన సంఘటనలు పునరావృతం కాకుండా ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకుని అందరితో కలిసి ముందుకు సాగుతున్నామని అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలో పాత్రికేయులతో సమన్వయ కమిటీ సమావేశం ఓ ఎస్ డి శివం ఉపాధ్యాయ, డి.ఎస్.పి రవీందర్ లతో కలిసి ఎస్పీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ కేకన్ మాట్లాడుతూ రానున్న మహా జాతరకు కోటి 50 లక్షల మంది భక్తులు వచ్చే అవకాశం ఉందని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవడానికి పదివేల మంది పోలీస్ సిబ్బంది నియమిస్తున్నామని, మేడారంలోని అమ్మవార్ల గద్దెల వద్ద మాస్టర్ ప్లాన్ తో పనులు కొనసాగుతున్నాయని వివరించారు. జాతర సందర్భంగా అమ్మవార్లను దర్శించుకోవడానికి అందరికీ ఒకే నిబంధనలు ఉంటాయని, 99 శాతం ఎలాంటి సంఘటనలు జరగకుండా ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకుందామని తెలిపారు. గతంలో రెండు జాతర సందర్భంగా పనిచేసిన అనుభవాన్ని దృష్టిలో ఉంచుకొని అధికారులకు దిశా నిర్దేశం చేస్తున్నానని, భక్తులకు ఇబ్బంది కలగకుండా అమ్మవార్లను దర్శించుకోవడానికి గతంలో ఉన్న క్యూలైన్లకు అదనంగా మరో ఐదు క్యూలైన్లను ఏర్పాటు చేయబోతున్నామని వివరించారు. 8 క్యూ లైన్ల ద్వారా భక్తులను అమ్మవార్ల దర్శనం కోసం అనుమతించి మూడు గేట్ల ద్వారా బయటికి పంపించడం జరుగుతుందని, జిల్లా పోలీసు యంత్రాంగం తీసుకునే నిర్ణయాలకు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని కోరారు. జాతర సందర్భంగా ట్రాఫిక్ సమస్య ఏర్పడకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయబోతున్నామని, ప్రత్యేక నినాదంతో రోడ్డు ప్రమాదాలు జరగకుండా భక్తులకు వివరించడం జరుగుతుందని అన్నారు. జాతర సందర్భంగా ఇతర సమయాలలో పలు రకాల వాహనాలు వేగంగా వెళ్లకుండా చర్యలు తీసుకోవడంతో పాటు ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ములుగు జిల్లాలో గంజాయి అమ్మకాలు జరగకుండా నిఘా ఏర్పాటు చేయబోతున్నామని, చెడు వ్యసనాలపై యువకులకు అవగాహన కలిగించడానికి కళాబృందాలచే అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తామని అన్నారు. అక్రమంగా ఇసుక, ఎర్ర మట్టి, ఇతర వస్తువులను అక్రమంగా రవాణా చేస్తే కేసులు నమోదు చేస్తామని, పలు రకాల పశువులు జాతీయ రహదారిపై రాకుండా వాటికి సంబంధించిన యజమానులకు ముందు సమాచారం అందించి వినని పక్షంలో పశువులను గోశాలకు తరలిస్తామని అన్నారు. ఇతర రాష్ట్రాలకు చెందిన వ్యక్తులు ములుగు జిల్లాలో పలు రకాల పనులు చేయడానికి వచ్చిన సందర్భంలో వారి వివరాలను పూర్తిగా సేకరించాలని, దీంతో పలు సంఘటనలు చోటు చేసుకోకుండా అవకాశం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. మేడారం జాతర సందర్భంగా పాత్రికేయులు ఎలాంటి ఇబ్బందులు గురికాకుండా ప్రత్యేక వాహనాలు ఏర్పాటు చేయడంతో పాటు వారికి గుర్తింపు కార్డులు ఇవ్వడానికి ఆలోచిస్తామని, జాతర విషయంలో పాత్రికేయులు సహకరించాలని కోరారు. ఎలాంటి సంఘటనలు జరిగిన తన దృష్టి కానీ ఇతర అధికారులు దృష్టి గానీ తీసుకపోవాలని, ప్రతి విషయాన్ని భూతద్దంలో చూపించకుండా సమస్య పరిష్కారం కోసం పాత్రికేయులు సూచనలు సలహాలు ఇవ్వాలని అన్నారు.





# తాడ్వాయిమేడారం రోడ్డుకు మరమ్మత్తులు ఎప్పుడో..?

- గుంతలు పడి అధ్వాన్నంగా రోడ్డు,,
- భయాందోళనకు గురవుతున్న వాహనదారులు,,
- జాతర సమీపిస్తున్నా పట్టించు కోని అధికారులు,,,
- తాడ్వాయి-- మేడారం రోడ్డుపై ఆర్ అండ్ బి శాఖ పట్టింపేది?

**ఏటూరునాగారం క్రైం నవంబర్ 27 (డి డి 9 వార్త)**

తాడ్వాయి నుంచి మేడారం వెల్లె రోడ్డుకు మరమ్మత్తులు ఎప్పుడొ అని ప్రశ్నిస్తున్నారు,ఈరోడ్డు గుంతలు పడి ప్రమాదకరంగా మారింది,, మండల కేంద్రానికి పర్లాంగుదూరంలొ కరెంటు సబ్ టేషన్ ముందట నుంచి పెద్ద పెద్ద గుంతలుపడ్డాయి అధికారులు కలెక్టర్ ,మంత్రికూడా ఈరోడ్డు నుంచెమేడారం వెల్తున్నారు. కాని ఈరోడ్డును పట్టించుకున్న దాఖలాలు లేవంటున్నారు, చిన్న చిన్న ఆటోలు, బైకులు వంటి వాహనాలు నిత్యంవెల్లుతున్నాయి, ఈ గుంతల్లొ పడిప్రమాదాలు జరుగుతున్నాయి, ఏడాది కాలంగా రోడ్డు ఇదేవిధంగా ఉంటుంది, ఎవరుపట్ట్చుకున్న దాఖలాలు లేకపోలేదు, ఆర్ అండ్ బి అధికారులు అయితె ఈరోడ్డును పట్టించుకోక పోవడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు, తాడ్వాయి మేడారం రోడ్డు మరమ్మత్తులు పనులపై దెస్టిపెట్టక నిర్లక్షం చేస్తున్నారనె ఆరోపనలు వస్తున్నారు తాడ్వాయునుంచి మేడారం దాక 13 కిలోమీటర్లు గల ఈరోడ్డు సంబందధిత శాఖ అధికారులు జుల్లాకలొక్టర్ కూడ పటిటించుకోవడం లేదంటున్నారు,


**ప్రదానరోడ్డు ఇదే,,!!**

మేడారం భక్తులు జాతరకు వెల్లెప్రదాన రోడ్డు ఇదే అయినందున రోడ్డును అభివృద్ది చేయవలసి ఉంది, ఆర్టీసి బస్సులు, వేలాదిగా వస్తుంటాయి, రాత్రింభవళ్లు బసులునడుస్తుంటాయి, రోడ్డుబాగుంటేనే వాహనాలు నడిచేది,రోడ్డుబాగాలేక పోతెవాహనాలు నడిచేది కష్టంగా ఉంటుంది, తు తు మంత్రంగా పనులుచేసి నిధులను కాజేస్తున్నారనె ఆరోపనలు వస్తున్నాయి, ప్రధాన రోడ్డునె పట్టించుకోలేదంటె మారుమూలన గలరోడ్లపరిస్తితి ఏవిధంగా ఉంటుందొ ఆలోచనచేయాలి,

# కన్నుల పండగగా.. అయ్యప్ప స్వామివారి 18 మెట్ల మహా పడిపూజ..

- పాల్గొన్న అయ్యప్ప, శివ స్వాములు, భవాని భక్తులు.





**నవంబర్ 27 డిడి 9 వార్త వెంకటాపురం.**

వెంకటాపురం మండల కేంద్రంలో గల హరిహర పుత్ర అయ్యప్ప స్వామి వారి 18 మెట్ల మహా పడిపూజ కార్యక్రమం బుధవారం రాత్రి కన్నుల పండుగగా జరిగింది. ఈ కార్యక్రమం గురు స్వాములు కొండపర్తి రాంబాబు, చిడం రమేష్, సాదు లక్ష్మణ్, కొండపర్తి శివకృష్ణ ఆధ్వర్యంలో సుమారు 500 మంది అయ్యప్ప స్వాములు ఈ పూజా కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. సాయంత్రం 6 గంటల నుండి అర్ధరాత్రి 12 గంటల దాకా మహా పడిపూజ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. మహా పడి పూజకు మండల కేంద్రం నుంచే కాకుండా సమీప ఏటూరూనాగారం నుండి కూడా అధిక సంఖ్యలో అయ్యప్ప భక్తులు పాల్గొనడం జరిగింది. పూజానంతరం భక్తులందరికీ కమిటీ ఆధ్వర్యంలో దాతల సాయంతో అల్పాహారం ఏర్పాటు చేయడం జరిగింది.

# ఇర్పసుకన్యసునీల్ దొర సర్పంచు అభ్యర్థిగా నామీనేషన్...!!

- తాడ్వాయిలో కాంగ్రేసు నాయకులు, సింగిల్ విండొ డైరెక్టర్లుహజరు,,
- ఎన్నికలఅధికారి(ఎంపిడిఓ)కి నామినేషన్ పత్రాలు సమర్పించె,,
- కాంగ్రెసుకు కంచుకోటైనతాడ్వా యిలో మళ్లీ మేమె గెలుస్తాం,,



**ఏటూరునాగారం క్రైం, నవంబర్ 27 (డిడి 9 వార్త)**

సర్పంచులు,వార్డునెంబర్లకు నామినేషన్లను తీసుకునేందుకు తాడ్వాయిలొ మూడు కౌంటర్లను ఏర్పాటుచేశారు, ఈక్రమంలొ ఎన్నికలరిటర్నింగుఅదికారిఅయినఎంపిడిఓ కు,తహశీల్దార్ ఐ కె పి కార్యాలయాల్లో ఈ నామినేషన్ పత్రాలను సమర్పించుతున్నారు, ఈక్రమంలొ ఇర్పసుకన్య సునీల్ దొర సర్పంచు అభ్యర్థిగా తన నామినేషన్ దాఖలు చేశారు, ఇర్పసుకన్య సునీల్ నామినేషన్ కు కాంగ్రేసు నాయకులు, కార్యకర్తలు, సింగిల్ విండొ డైరెక్టర్లు పెద్ద ఎత్తున తరలివచ్చారు, మండలసమాఖ్య భవనంలో ఎన్నికలనామినేషన్ల స్వీకరణ కేంద్రాన్ని ఏర్పాటుచేశారు, ఇందులొ ఎన్నికల అధికారులుగా సుతారి పాపారావు కల్తిశ్రీనువాస్ ,ఎంపి ఓ శ్రీనువాసు నామినేషన్లనుతీసుకుంటున్నారు ,ఇర్పసుకన్యనామీనేషన్ కు కాంగ్రేసు నాయకులు యానాలసిద్దిరెడ్డి, రంగణబోయిన జగదీష్, పిట్టలసారయ్య, హాజరయ్యరు. ఏది ఏమైన ప్రజలు తమవైపె ఉన్నారు, గెలుపుతమదె అనిదీమావ్యక్తం చేశారు,

# అధైర్య పడొద్దు ..అండగా ఉంటా



- ఏజెన్సీ గ్రామాలలోని మృతుల కుటుంబాలకు పరామర్శ
- యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి కుంజా సూర్య

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

మృతుల కుటుంబ సభ్యులు ఎవరు అధైర్య పడవద్దు అని , వారి కుటుంబ సభ్యులకు అండగా ఉంటానని యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి కుంజా సూర్య అన్నారు. ఈ మేరకు గురువారం ములుగు మండలం లోని ఏజెన్సీ గ్రామాలలో ఇటీవల మృతి చెందిన కుటుంబ సభ్యులను యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి కుంజా సూర్య పరామర్శించారు.రాయినిగూడెం మాజీ సర్పంచ్కల్తీ.సమ్మయ్య, లాలాయిగూడెం (సర్వాపూర్) గ్రామానికి చెందినచల్లూరి.పద్మ భర్త ,అంకన్నగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులుఅల్లెం. కృష్ణ ,పెగడపల్లి గ్రామానికి చెందిన నాయిని.కృపమ్మ(లక్ష్మీ) , బస్వోజు. స్వామి ,కొత్తూరు గ్రామంలోని కాంగ్రెస్ నాయకులు ఇండ్ల.రాజమల్లు ,సామల.సారమ్మ , మరణించగా ,ఆయా వారి కుటుంబ సభ్యులకు బియ్యంతో పాటు ఆర్థిక సహాయం అందించారు.అనంతరం కుంజా సూర్య మాట్లాడుతూ మృతి చెందిన కుటుంబ సభ్యుల కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు. ఆయా వారి కుటుంబాలకు ఏ సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని, పరిష్కరించేందుకు తాను సిద్ధంగా ఉన్నానని ఆయన తెలిపారు.



# వివిధ శుభకార్యాలలో పాల్గొన్న ములుగు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పైడాకుల అశోక్

**గోవిందరావుపేట, నవంబర్ 27 డి డి 9 వార్త**

ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ గురువారం మండల పరిధిలోని పలు శుభకార్యాలకు హాజరై కార్యక్రమాలను శుభారంభం చేశారు. మొద్దులగూడెం గ్రామానికి చెందిన కానిస్టేబుల్ దార్ల సంధ్య వివాహ మహోత్సవం గోవిందరావుపేట మండలం పస్రా గ్రామంలోని కొండ్రెడ్డి చెన్నారెడ్డి గార్డెన్స్‌లో జరిగింది. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా విచ్చేసిన అశోక్ నూతన వధూవరులను ఆశీర్వదిస్తూ సంతోషం వ్యక్తం చేశారు.ఆ తరువాత పసర గ్రామానికి చెందిన ఘంటెనపల్లి మహేష్ మరియు సునీల్ గార్ల నూతన గృహ ప్రవేశ మహోత్సవానికి అశోక్ గారు హాజరై కొబ్బరికాయ కొట్టి గృహ ప్రవేశాన్ని ప్రారంభించారు.

ఈ కార్యక్రమాల్లో మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎండి. ఇస్సార్ ఖాన్, ఎస్ సి సెల్ జిల్లా అధ్యక్షులు దాసరి సుధాకర్, మంత్రి సీతక్క వ్యక్తిగత సహాయకుడు బరిగల భాస్కర్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చింత క్రాంతి, దేపాక కృష్ణ, కోమటిరెడ్డి సమ్మిరెడ్డి, దార్ల విజయ్ తదితర నాయకులు పాల్గొన్నారు.



# డిసెంబర్ 7న ములుగులో మహా పడిపూజ

- **మహా పడిపూజ కమిటీ ఎన్నిక**
- **అధ్యక్షుడిగా భాస్కర్ రెడ్డి**

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

ములుగు జిల్లా కేంద్రంలో డిసెంబర్ 7వ తేదీన రామాలయ ఆలయ ప్రాంగణంలో నిర్వహించనున్న అయ్యప్పస్వామి మహా పడిపూజ కార్యక్రమమును ములుగు అయ్యప్ప స్వాములు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన కమిటీని గురువారం రామాలయం ప్రాంగణంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కమిటీకి గౌరవ అధ్యక్షునిగా భాస్కర్ రెడ్డి, మధుస్వామి, శ్రీను స్వాములను, అధ్యక్షునిగా దొంతి రెడ్డి శ్రీనివాస్ రెడ్డిని, ప్రధాన కార్యదర్శిగా పొడాల హోం ప్రకాష్ స్వామిని, దొంత రెడ్డి వాసుదేవ రెడ్డి, రాకేష్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా విగ్నేశ్వర చారి, బోడ కుమార్ స్వామి, కోశాధి కారిగా రుద్రోజు ఆనంద్ చారి స్వామి, మీడియా ఇన్చార్జిగా, నేతావత్ సుధాకర్, రంజిత్ లను నియమించడం జరిగిందనీ కమిటీ సభ్యులు తెలిపారు.

# ఎస్సి, ఎస్టీ కమిషన్ సభ్యుని పూజలు

**కాళేశ్వరం నవంబర్ 27 ( డిడి 9 వార్త )**



భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం 1 సుప్రసిద్ధ త్రివేణి సంఘమ తీరం లో వెలసిన కాళేశ్వర ముక్తేశ్వర ఆలయం లో గురువారం నాడు తెలంగాణ. ఎస్సి, ఎస్టీ కమిషన్ సభ్యుడు రాంబాబు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న ఆయనకు అర్చక, సిబ్బంది ప్రధాన రాజగోపురం నుండి స్వాగతం పలికి స్వామివారికి అభిషేకం, అమ్మవారి ఆలయంలో నిర్వహించారు. పూజల అనంతరం స్వామి వారి శేష వస్త్రాలతో ఆలయ సిబ్బంది అర్చక స్వాములు సన్మానించి తీర్ధప్రసాదాలు అందజేశారు

# దివ్యాంగులకు క్రీడా పోటీలు

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

ములుగు జిల్లా లోని దివ్యాంగులందరికీ తెలియజేయునది ఏమనగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం2025 సందర్భంగా ములుగు జిల్లాలోని దివ్యాంగులందరికీ ఆటల పోటీలు నిర్వహించడం జరుగుతుంది. ఈ క్రింది తెలిపిన జిల్లా స్థాయి ఆటల పోటీలు తేదీ: 29 11 2025 రోజున స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణం, ములుగు నందు జరుపబడును అని జిల్లా సంక్షేమ అధికారి టి .రవి తెలియచేసారు . కావున ఆసక్తి గల దివ్యాంగులు ఉదయం 9 గంటలకు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణం నందు హాజరు కాగలరు. జిల్లాలోని దివ్యాంగులందరికీ జూనియర్స్ 10 సాం,,17 సం ,,సీనియర్స్ 18 - 54 సం.. విభాగాలలో ఆటల పోటీలు నిర్వహించబడును. ఇట్టి ఆటల పోటీలలో పాల్గొనే దివ్యాంగులు సదరం మరియు ఆధార్ కార్డు తీసుకొని రాగలరు అలాగే ఇందులో గెలుపొందిన మొదటి విజేతలను రాష్ట్ర స్థాయి పోటీలకు పంపబడును కావున ఆసక్తి ఉన్న దివ్యాంగులు అందరూ పాల్గొనగలరు.

అందులకు : 1.రన్నింగ్ 2.షాట్ పుట్ 3. చెస్

వినికిడి లోపం : 1.రన్నింగ్ 2. షాట్ పుట్ 3. జవేలిన్ త్రో

శారీరకం : 1.షార్ట్ పుట్ 2. జవేలిన్ త్రో 3 . క్యా రమ్స్

బుద్ధి మంద్యం 1.రన్నింగ్ 2.షాట్ పుట్

ఇతర వివరముల కొరకు జిల్లా సంక్షేమ అధికారి, మహిళా, శిశు, దివ్యాంగుల మరియు వయోవృద్ధుల శాఖ, ములుగు కార్యాలయం నందు సంప్రదించగలరని తెలియజేయుచున్నాము.

# బూడిద దందా నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతున్న ఎన్టిపిసి యాజమాన్యం

- **బి ఆర్ఎస్,పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోడేటి శంకర్ గౌడ్.**

**డిడి9వార్త /రామగుండం నవంబర్ 27:**




రామగుండం నియోజక వర్గం తెలంగాణ రక్షణ సమితి డెమొక్రటిక్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో టిఆర్ఎస్ డి పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోడేటి శంకర్ గౌడ్ మాట్లాడుతూ.ఎన్ టి పి సి యాజమాన్యం గత సంవత్సరం ఈ యాక్షన్ ద్వారా బూడిద లోడింగ్ కోసం నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగింది. మరి అట్టి నోటిఫికేషన్లు ఈ ప్రాంతంలోని ముఖ్యంగా రామగుండం ప్రాంతంలోని చిన్న చితక దళిత, బీసీ, ఎస్టీ, పేద వర్గాలకు చెందిన సుమారు 45 మంది కాంట్రాక్టర్లు టెండర్ వేసి బూడిద టెండర్ ను దక్కించుకోవడంజరిగింది. అట్టి టెండర్లు ఎవరెవరికైతే ఎన్ని క్యూబిక్ మీటర్లు టెండరు తగ్గించుకున్నారో వాళ్లు ఆ బూడిదను వెలికి తీయడానికి వాళ్లకు మిషన్ పర్మిషన్ ఇవ్వాల్సిన అవసరం ఎన్టిపిసి యాజమాన్యంకు ఉన్నదనీ అన్నారు.కానీ ఇక్కడ ఏం జరుగుతుంది అంటే ఎన్టిపిసి వాళ్ళు కాంట్రాక్టర్ల వద్ద ఈ ఎండి కట్టించుకొని టెండర్ వచ్చిన వాళ్ళ దగ్గర సిపిజి అమౌంట్ టెన్ పర్సెంట్ కట్టించుకుని వాళ్లకు మిషను ఇవ్వకుండా ఎన్టీపీసీకి సంబంధించి ఎవరైనా పలుకుబడి ఉపయోగించిన వాళ్లకు లేదా.. ఎన్టిపిసి లోని అధికారులకు సంబంధించిన వాళ్లకు మాత్రమే మిషన్ పర్మిషన్ ఇచ్చి యాష్ లోడింగ్ కు అవకాశం కల్పించడం అనేది ఇది ఒక మోసపూరితమైన కుట్ర అని అన్నారు.వాస్తవానికి వస్తే ఎన్టీపీసీ అధికారులే.. బినామిలను పెట్టుకొని బూడిద దందాలను నిర్వహిస్తున్నారా.అనేది అర్థం కాని విషయం. రామగుండం నియోజకవర్గంలో ఉన్న ఎమ్మెల్యే మౌనంగా ఉండి. ఎన్ టి పి సి అధికారులకే వత్తాసు పలకడం ఏంటని ఈ ప్రజలు ఆలోచన చేస్తున్నారు. అలాగే. మరి ఎమ్మెల్యేకు సంబంధించిన బినామీ లేనా మరి వీళ్ళు అని సందేహం వ్యక్తం అవుతుంది. ఈ శాసన సభ్యుడు గాని ఎన్టిపిసి యాజమాన్యం గాని వాళ్లే బూడిదను లిఫ్ట్ చేయాలని అనుకున్నట్లైతే ఈటెండర్లు పెట్టడం ఎందుకు చిన్నాచితక కాంట్రాక్టర్ల వద్ద డబ్బులను ఎన్టిపిసి యాజమాన్యం కట్టించుకోవడం ఎందుకు. వాళ్ళ జీవితాలతో చెలగాటం ఆడడం ఎందుకు ఇది అర్థం కాని విషయం అన్నారు. దీనికోసం మేము టిఆర్ఎస్ డి పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని ఉన్నతాధికారులకు సిబిఐ కి ఇంటలిజెన్స్ వర్గాలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు నేరుగా కలసి దరఖాస్తులు చేసి బూడిద దందాపై విచారణ చేయాల్సిందిగా మేము బయలుదేరడానికి సిద్ధంగా ఉన్నాం అని హెచ్చరిస్తున్నాం.ఇకమీదటైనా ఈ అక్రమ బూడిద దందాను నిలిపివేసి స్థానికంగా ఉన్నటువంటి నిరుద్యోగ యువత కు టెండర్ల ను పాడుకొని టెండర్లలో భాగస్వాములై అయ్యే విధంగా ఆ ఎన్టీపీసీ పరివాహక ప్రాంతంలోని నిరుద్యోగులకు అవకాశం కల్పించేలా స్థానిక ఎమ్మెల్యే గాని ఎన్టిపిసి యాజమాన్యం కృషి చేయాలని మేము డిమాండ్ చేస్తున్నాం.లేని పక్షంలో మా తెలంగాణ రక్షణ సమితి డెమొక్రటిక్ పార్టీ తరపున ఆందోళనలు చేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలియజేస్తున్నాం.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ డి పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈదునూరి నర్సింగ్, పార్టీ మహిళా విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోడేటి స్వరూప, పార్టీ రామగుండం కార్పొరేషన్ అధ్యక్షులు నీలం బిక్షపతి, ఎస్సీ సెల్ కార్పొరేషన్ అధ్యక్షులు శనిగరపు శివకృష్ణ తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

# మండలంలో ప్రశాంతంగా నామినేషన్లు..

**కరక గూడెం/ నవంబర్ 27 (డిడి 9 వార్త):**

మండలంలో గ్రామపంచాయతీ ఎన్నికల నామినేషన్ ప్రక్రియ ఈరోజు ప్రశాంతంగా కొనసాగింది ఈరోజు సర్పంచ్ నామినేషన్లు మొత్తం 10. తాటి గూడెం 1, కొత్తగూడెం 1, చిరు మల్ల 4, కరక గూడెం 1, సమత్ బట్టుపల్లి 2, కాగా వార్డు నెంబర్లుగా సమతపట్టుపల్లి 1, వట్టం వారి గుంపు 1 చొప్పున నామినేషన్లు స్వీకరించినట్లు ఎంపీడీవో కుమార్ తెలిపారు స్థానిక అభ్యర్థులు ఉదయం నుంచి కార్యాలయాన్ని సందర్శించి అవసరమైన పత్రాలతో నామినేషన్ దాఖలు చేశారు అధికారులు నామినేషన్ల పరిశీలనను పకడ్బందీగా నిర్వహించడంతో పాటు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేశారు ఎన్నికల నియమావళిని కచ్చితంగా పాటిస్తూ నామినేషన్ స్వీకరణ చేపట్టినట్లు ఎంపీడీవో కుమార్ తెలిపారు కార్యక్రమంలో ఎంపీడీవో కుమార్ ఎంపీ ఓ మారుతి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు



# తబితా ఆశ్రమంలో నూతన వస్త్రాలను అందించిన ఆర్.ఎం.ఓ డాక్టర్ రాజు

- **ఆశ్రమ పిల్లలు మంచిగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలి.**

**డిడి9వార్త /రామగుండం నవంబర్ 27:**



గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రి సిమ్స్ మెడికల్ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆర్.ఎం.ఓ గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ రాజుశివాని దంపతులకు బుధవారం గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రి లో కుమారుడు పుట్టిన సందర్భంగా గురువారం రామగుండం తబితా ఆశ్రమ పిల్లలకు నూతన వస్త్రాలను అందించడం జరిగిందని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ పేర్కొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రి లో డాక్టర్ గా విధులు నిర్వహిస్తున్న రాజు నిరంతరం ఆసుపత్రి కి వైద్యం కోసం వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించడం జరుగుతుందని, డాక్టర్ రాజు మొదటి నుంచి ప్రభుత్వ స్కూల్, కాలేజీ మరియు మెడికల్ కాలేజీ లో విద్యను పూర్తి చేసుకుని నేడు ఉన్నత స్థాయికి ఎదిగి డాక్టర్ గా పలువురి కి సేవలు అందించడం జరుగుతుందని ఆయన అన్నారు. డాక్టర్ రాజు సతీమణి శివాణి ప్రసూతి కోసం ప్రభుత్వ ఆసుపత్రి లో చేయించుకోవడం గొప్ప విషయం అని పలువురికి ఆదర్శంగా నిలిచారని ఆయన కొనియాడారు. డాక్టర్ రాజు మాట్లాడుతూ పేద కుటుంబం నుంచి వచ్చిన నేను చిన్నప్పటి నుంచి క్రమశిక్షణ, మంచి నడవడి తో చదువుకుని డాక్టర్ గా ఉన్నత స్థాయికి ఎదిగి వైద్య వృత్తి తో పాటు సామాజికంగా సేవలు అందించడం జరుగుతుందని ఆయన అన్నారు. ఆశ్రమ పిల్లలు మంచిగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదిగి సమాజానికి సేవలు అందించాలని ఆయన సూచించారు. అనంతరం ఆశ్రమములో ఉన్న పిల్లలకు నూతన వస్త్రాలను అందించడం జరిగిందని వారు తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు వీరేంద్ర నాయక్ తో పాటు ప్రభుత్వ ఆసుపత్రి కి చెందిన సిబ్బంది శివ, మల్లేష్ లు మరియూ వారి మిత్రబృందం, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు తొడుపునూరి రమేశ్ కుమార్, ఏఐటియుసి నగర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం ఎ గౌస్.తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# పల్లెల్లో మొదలైన పంచాయితీ సందడి

- మద్దతుదారులను కూడగట్టుకుంటున్న ఆశావాహులు
- మొదలైన మందు విందు పార్టీలు ?
- నేనంటే.., నేనే సర్పంచ్ అభ్యర్థిని అంటూ పోటీ ?
- ఆర్థిక బలం, అంగ బలం ఉన్నోళ్లకే టికెట్ ?
- సర్పంచి, వార్డు మెంబర్ అభ్యర్థులపై ప్రధాన పార్టీల ఫోకస్
- భార్యలకు టికెట్ కోసం భర్తల ప్రాకులాట ?




**డి డి 9 వార్త, ములుగు బ్యూరో :**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల కు నగారా మోగడంతో పల్లెల్లో సందడి మొదలైంది. ఎవరికి వారే నేనంటే నేను సర్పంచ్ అభ్యర్థి అంటూ ప్రధాన పార్టీల్లో పోటాపోటీ నెలకొంది. గ్రామాల్లో ఎక్కడ చూసినా పార్టీల అభ్యర్థులపైనే చర్చ కొనసాగుతుంది. కాంగ్రెస్ టిఆర్ఎస్ బిజెపి పార్టీలు అంగ బలం అర్థబలం ఉన్న అభ్యర్థులనే బరిలో నిలిపేందుకు యోచిస్తున్నట్లుగా తెలుస్తుంది. తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కావడం మూడు విడుదలగా సర్పంచి వార్డు మెంబర్లు ఎన్నికలు నిర్వహించేం దుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుం డగా సర్పంచ్ అభ్యర్థుల ఎంపిక ఆయా పార్టీలకు తలనొప్పిగా మారనుంది. ములుగు జిల్లాలో మొదటి విడత లో గో విందరావుపేట, తాడువాయి, ఏటూర్ నాగారం మండలాల్లో, రెండవ విడత ములుగు, మల్లంపల్లి, వెంకటాపూర్ మండలాల్లో, మూడో విడత లో కన్నాయి గూడెం, వాజేడు, వెంకటాపురం మండ లాల్లో ఎన్నికలు నిర్వహించనున్నారు. మొదటి విడతలు నిర్ణయించబడ్డ మూడు మండలాల్లో గురువారం కొన్నిచోట్ల వార్డు మెంబర్లకు నామినేషన్లు వేశారు. రిజర్వే షన్ పరంగా సర్పంచి అభ్యర్థులు ఆయా పార్టీలలో ఉన్న మద్దతుదారులను కూడ గట్టుకుంటున్నారు. రెండు రోజుల నుండి మద్దతుదారులను కూడగట్టు కునేందుకు మందు విందు పార్టీలు ఏర్పాటు చేసు కుంటున్నారు. ఆయా గ్రామాలలో ఎవరు ఎక్కువ డబ్బులు ఎన్నికలకు చేస్తారో వారికి టిక్కెట్టు ఇస్తామని పోటీలు పెడు తున్నారు. జిల్లాలో కొన్ని గ్రామాలలో మాత్రం సిఎస్టి అభ్యర్థులు సరిగా దొరకక పార్టీ నాయకత్వం తల పట్టుకుంటున్న తెలుస్తుంది. ప్రధాన పార్టీలైన కాంగ్రెస్ టిఆర్ఎస్ బిజెపి నాయకత్వం గెలుపు గుర్రాలకే టికెట్ ఇవ్వాలని నిర్ణయించు కున్నారు. అయితే గ్రామాలలో కొన్నిచోట్ల మహిళలకు రిజర్వేషన్ రావడంతో భార్య లకు టికెట్ ఇప్పించుకోవడానికి భర్తలు నాన్న తంటాలు పడుతున్నారు. గ్రామా ల్లో ప్రధాన పార్టీలు గత రెండు రోజులుగా సమావేశాలు ఏర్పాటు చేసుకుని ఎవ రెవరు అభ్యర్థులు పోటీకి నిలబడతారో చర్చిస్తున్నారు. గత నాలుగు రోజులుగా జిల్లాలో అధికారులు ఎన్నికల పనుల్లో పూర్తిస్థాయిగా నిమగ్నమయ్యారు.



# మంత్రి సీతక్కను కలిసిన ముంజాల

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**


ములుగు జిల్లా కేంద్రంలో పంచా యతీరాజ్ శాఖ శ్రీ శిశు సంక్షేమ శాఖ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రివర్యులు సీతక్క ని ఈరోజు క్యాంప్ ఆఫీసులో పూర్వ పిడిఎస్ యు ప్రగతిశీల ప్రజా స్వామ్య విద్యార్థి సంఘం ములుగు జిల్లా అధ్యక్షులు ముంజాల బిక్షపతి గౌడ్ మంత్రివర్యులు సీతక్క ని కలిసి పూర్వ ఉద్యమకారుల సమస్యలపై చర్చించ డం జరిగినది. పూర్వ ఉద్యమకారులకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని కోరడం జరిగినది తప్పకుండా పూర్వ ఉద్యమ మిత్రులకు ఇందిరమ్మ ఇండ్లు ఇస్తానని హామీ ఇవ్వడం జరిగినది. మంత్రివర్యు లు సీతక్క ని కలిసిన వారిలో ముంజాల బిక్షపతి గౌడ్ వెంట ఉన్నవారు పూర్వ ఉద్యమ మిత్రులు బిక్కినేని రామారావు, కృష్ణన్న, ఈసాల చంద్రయ్య, న్యూ డెమోక్రసీ పార్టీ నాయకులు బొమ్మిడ సాంబయ్య, తదితరులు మంత్రివర్యులు సీతక్కని కలవడం జరిగింది.

# ఎన్నికల ప్రవర్తన, నియమవాలి పై సమీక్ష సమావేశం

**పెద్దపల్లి జిల్లా, నవంబర్ 27, (డి డి 9 వార్త):**



పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం అంతర్గాం తహశీల్దార్ కార్యాలయం లో ఎన్నికల ప్రవర్తన, నియమావళి పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వ హించడం జరిగింది. ఈ సందర్భంగా అంతర్గాం తహశీల్దార్ తూమూ రవీందర్ పటేల్ మాట్లాడుతూ మండల కేంద్రంలో ప్రస్తుతం జరిగే అటువంటి స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని సంబంధిత మండల ప్రభుత్వ అధికారులకు వివిధ శాఖలకు మండల ఎన్నికల కోడ్ నియమా వళి అమలులో ఉన్నందున సంబంధిత అధికారులు చేపట్టవలసిన కార్యచరణకు సంబంధించి సూచనలు అందించడం జరిగింది. అలాగే ముఖ్యంగా సంబంధిత ప్రభుత్వ ఉద్యోగుల ప్రవర్తన క్రమశిక్షణకు, స్థానిక ఎన్నికలలో పోటీ చేసే అటువంటి అభ్యర్థులు మీటింగు, ర్యాలీలు నిర్వహిం చుటకు ముందస్తుగా అనుమతి తీసుకో వాలని, ప్రభుత్వ ఆస్తులు, కార్యాలయా లు, కమ్యూనిటీ సంస్థలు సంబంధిత వాటిని వారు వ్యక్తిగతంగా వాడుకో రాదని, ఒకవేళ వీటిని వాడుకున్నట్టయితే సంబంధిత ప్రభుత్వ అధికారులు తక్షణ మే వారిపై చర్యలు తీసుకోవాల్సిందిగా సంబంధిత ప్రభుత్వాధికారులకు, వివిధ శాఖ అధికారులకు అంతర్గాం తహశీ ల్దార్ తూమూ రవీందర్ పటేల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అంతర్గాం తహసిల్దార్ తూమూ రవీందర్ పటేల్, డిప్యూటీ తహ సిల్దార్ మల్యాల తిరుపతి, మండల ప్రజా పరిషత్ ఎంపిఓ బైరవేణు మాధవ్, స్పెషల్ ఆఫీసర్, రామగుండం ప్రాజెక్ట్ చైల్డ్ డెవల ప్మెంట్ అధికారి అలేఖ్య పటేల్, అంతర్గాం పోలీస్ అధికారి హెడ్ కానిస్టేబుల్ సోగాల శ్రీనివాస్, రెవెన్యూ గిరిధవార్లు శ్రీమన్, గుంటరమేష్, గ్రామపంచాయతీ కార్యద ర్శులు, సంబంధిత పోలీస్, రెవెన్యూ, పం చాయతీ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# నామినేషన్ల స్వీకరణ కేంద్రాన్ని పరిశీలించిన డిఎస్పీ రవీందర్ రెడ్డి..

- నామినేషన్లు స్వీకరించే అధికారులతో సమావేశం..
- పోలీసు శాఖ కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేపట్టినట్లు డిఎస్పి రవీందర్ రెడ్డి తెలిపారు..

**మణుగూరు/. నవంబర్ 27 ( డి డి 9 వార్త)**

మణుగూరు మండలం లోని సమితి సింగారం గ్రామపంచాయతీ లో జరుగుతున్న స్థానిక సంస్థల ఎన్ని కల నామినేషన్ ప్రక్రియను పర్యవేక్షి స్తూ డిఎస్పి రవీందర్ రెడ్డి నామినేషన్లు స్వీకరించే అధికారులతో సమావేశం నిర్వహించా రు. నామినేషన్ స్వీకరణ, పరిశీలన, భద్రతా ఏర్పా ట్లు, ప్రజా రద్దీ నియం త్రణ వంటి అంశాలపై అధికారులు అందించిన వివరాలను ఆయన సమ గ్రంగా తెలుసుకున్నారు. ఎలాంటి అక్రమాలు జరగకుండా, అభ్యర్థులు మరియు వారి అనుచరులు నియమ ని బంధనలు పాటించేలా కఠిన చర్యలు తీసుకుంటామని డిఎస్పి రవీందర్ రెడ్డి తెలిపారు. నామినేషన్ కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు, సీసీ కెమెరాలు, ప్రవేశ నియంత్రణ వంటి చర్యలను అధికారులు వివరించగా, అవసర మైన చోట అదనపు సిబ్బందిని నియ మించేందుకు సూచనలు ఇచ్చారు. ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, శాంతియుతంగా సాగేందుకు పోలీసు శాఖ కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేపట్టిన ట్లు డిఎస్పి రవీందర్ రెడ్డి తెలిపారు....




# చీర్యాలలో విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

**బోడుప్పల్, నవంబర్ 27, (డిడి9 వార్త)**

మేడ్చల్ నియోజకవర్గంలోని దమ్మై గూడ మున్సిపాలిటీ చీర్యాల గ్రామంలో పోచమ్మ, రేణుక, ఎల్లమ్మ దేవతల విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం భక్తి శ్రద్ధలతో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా (డీసీసీ ) అధ్యక్షుడు తోటకూరి వజ్రేష్ యాదవ్ విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ వేడుకలో వజ్రేష్ యాదవ్ దేవతల కు అభిషేకం, అర్చనలు చేసి గ్రామ ప్రజల సమృద్ధి సుఖశాంతులు కోరుకున్నారు. గ్రామంలో జరిగే ధార్మిక కార్యక్రమాలు ప్రజల్లో ఐక్యత, శాంతి, సాంప్రదాయాల కు ప్రాధాన్యతను పెంచుతాయని ఈ సం దర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధు లు, యువకులు మరియు భక్తులు భారీగా పాల్గొని దేవతల దర్శనం పొందారు.





## ప్రశాంతంగా నామినేషన్లు..

- **నామినేషన్ల పరిశీలనను పకడ్బందీగా ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు ..**

**పినపాక .నవంబర్ 27 (డి డి 9 వార్త )**

మండలల్లో. గ్రామపంచాయతీ ఎన్నికల నామినేషన్ ప్రక్రియ ఈరోజు ప్రశాంతంగా కొనసాగింది. ఈరోజు సర్పంచ్ నామినేషన్లు అశ్వాపురం సర్పంచ్ స్థానాలు 13 వార్డు నెంబర్లు 16 మణుగూరు సర్పంచ్ 9 వార్డ్ నెంబర్ 23, పినపాక 15 వార్డు నెంబర్లు 19 ,కరకగూడెం సర్పంచ్ 10 , వార్డ్ నెంబర్ ఒకటి నామినేషన్లు స్వీకరించినట్టు , అధికారులు తెలిపారు. స్థానిక అభ్యర్థులు ఉదయం నుంచే కార్యాలయాన్ని సందర్శించి, అవసరమైన పత్రాలతో నామినేషన్ దాఖలు చేశారు. అధికారులు నామినేషన్ల పరిశీలనను పకడ్బందీగా నిర్వహించడంతో పాటు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేశారని. ఎన్నికల నియమావళిని ఖచ్చితంగా పాటిస్తూ నామినేషన్ స్వీకరణ చేపట్టినట్లు అధికారులు తెలిపారు. ...




### సర్పంచ్ గ ఉడుత శంకర్

## నామినేషన్ దాఖలు

**డిడి9వార్త /రామగుండం నవంబర్ 27:**

ఈరోజు రామగిరి మండల్ పన్నూర్ గ్రామ సర్పంచిగా అభ్యర్థిగా గత 20 సంవత్సరాలుగాకాంగ్రెస్ పార్టీలో. పనిచేస్తూ కొద్ది సంవత్సరాలు రైతు సంఘం అధ్యక్షునిగా రైతులకు సేవలందించి మరికొద్ది సంవత్సరాల నుండి సింగరేణిలో కార్మికులకు ఎల్లవేళలా తోడై ఉంటూ మండలంలో గ్రామాలలో ఉన్నటువంటి పేదవారికి అండగా ఉంటూ ఏ వ్యక్తికి ఆపద వచ్చినా ఆస్పత్రిలలో సేవలు అందిస్తూ చేసిన పనికి గుర్తింపుగా కాంగ్రెస్ పార్టీ పైన నమ్మకంతో ఈరోజు . ఉడుత శంకర్ యాదవ్. దుదిల్ల శ్రీధర్ శ్రీనుబాబు ఆశీస్సులతో నామినేషన్ దాఖలు చేయడం జరిగింది.

## అండర్14 క్రికెట్ సెలక్షన్స్ లో చేతన బెస్ట్ క్రికెట్ అకాడమీ క్రీడాకారుల ప్రభంజనం

**భద్రాచలం, నవంబర్ 27 (డిడి9 వార్త)**

ఉమ్మడి ఖమ్మం జిల్లా అండర్14 క్రికెట్ జట్టు ఎంపికల్లో భద్రాచలం కీర్తి పతాకాన్ని ఎగురవేసింది. భద్రాచలంలో గురువారం నిర్వహించిన ఈ ప్రతిష్ఠాత్మక సెలక్షన్స్‌లో స్థానిక చేతన బెస్ట్ క్రికెట్ అకాడమీకి చెందిన ఏడుగురు యువ క్రీడాకారులు అద్భుత ప్రతిభ కనబరిచి జిల్లా జట్టుకు ఎంపికయ్యారు. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల నుంచి మొత్తం 105 మంది క్రీడాకారులు ఈ ఎంపికల్లో పాల్గొన్నారు. తీవ్రమైన పోటీ మధ్య, చేతన అకాడమీకి చెందిన ఏడుగురు ఆటగాళ్లు తమ నైపుణ్యాన్ని, క్రీడాస్ఫూర్తిని ప్రదర్శించి సెలక్టర్ల దృష్టిని ఆకర్షించారు. ఎంపికైన క్రీడాకారుల్లో పంజా క్రిష్ యాదవ్ సహా మరో ఆరుగురు విద్యార్థులు ఉన్నారు. జిల్లా జట్టులో వీరి ఎంపిక భద్రాచలం క్రీడా వర్గాల్లో సంతోషాన్ని నింపింది. ఈ సందర్భంగా, ప్రతిభ కనబరిచిన యువ క్రీడాకారులను చేతన బెస్ట్ క్రికెట్ అకాడమీ కోచ్ కుప్పాల తేజ ప్రత్యేకంగా అభినందించారు. రాష్ట్రస్థాయి టోర్నమెంట్లలోనూ అద్భుత ప్రదర్శన చేయాలని ఆకాంక్షిస్తూ వారికి శుభాకాంక్షలు తెలిపారు. అకాడమీ శిక్షణ, క్రీడాకారుల పట్టుదల వల్లే ఈ విజయం సాధ్యమైందని కోచ్ తేజ పేర్కొన్నారు.




## మొక్కలపెంపకంతోనె అందరం ఆరోగ్యంగా ఉండేది..!!

- **అన్నిపాఠశాలల్లో మొక్కలను పెంఛండి,,,**
- **పిల్లలు ఆరోగ్యంతో పాటు, ఆహల్లాదంగా ఉంటుంది,,**
- **అన్ని యజమాన్యాలు శ్రద్ధపెడితె బాగుంటుంది,,**
- **ఎం ఈ ఓ గడ్డి శ్రీనువాస్,,,**

**ఏటూరునాగారం క్రైం నవంబర్ 27( డిడి 9 వార్త )**

మండలంలోని అన్ని గ్రామాలలో నడుస్తున్న ప్రాథమిక,హౌస్కూల్స్ లొ మొక్కలను పెంచితె ఉద్యానవనం వలె ఉండి చల్లని గాలినిస్తాయని తెలిపారు, మండల ఎం ఈ ఓ జి శ్రీనివాస్ ఈసందర్బంగా మాట్లాడారు తాడ్వాయి ఆశ్రమ స్కూల్,ఇందిరానగరం, కస్తూరి కాలెజిలో రకరకాల మొక్కలను నాటించారు, ఈ సందర్బంగా ఎం ఈ ఓ మాట్లాడుతు మిగతాపాఠశాలల్లో సైతం మొక్కలను నాటితె ఆహల్లాదకరం ఉంటుంది, చక్కటివాతావరణం కలుగుతుంది స్వశ్చమైన గాలినిపీల్చుకోవడం ద్వారా ఆరోగ్యం బాగుంటుందన్నారు, పచ్చనిమొక్కలు ,పూటతోటల వలె అన్నివిధాల సౌకర్యంగా ఉంటుందని



సూచించారు, ఈపాఠశాలల హెడ్మాస్టర్లు హర్షం వ్యక్తంచేశారు, ఇలాంటి సలహలు,సూచనలు ఇంకా ఇస్తెమెము మా పాఠశాలల విద్యార్థులు తప్పకుండా పాటిస్తామని తెలిపారు, మండలాల,ని ఆశ్రమ స్కూల్స్,ఎడు హైస్కూల్,23 గిరిజన పాఠశాలలు మిగతా మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలు నడుస్తున్నాయి వీటన్నింటిలొ మొక్కలునాటె బాద్యతను బాదృతగా తీసుకోవాలన్నారు, ఇప్పటినుంచి ఈకార్యక్రమం ప్రారంబిస్తె నాలుగునెలల్లొ మొక్కలు పెద్దగవుతాయి విద్యార్థులకు పూలు,పండ్లు, మంచిగాలి అందుతుందన్నారు, అప్పడె విద్యార్థులు ఆరోగ్యంగా ఎదుగుతారని తెలిపారు, మొక్కలు నాటడంలొ అందరుబాగస్వాములు కావాలన్నారు,

## వద్దు రో నాయన ..ఇసుక ర్యాంపు ఈ దారిన..

- **రిలే నిరాహార దీక్షలు చేపట్టిన మొరవానిగూడెం గ్రామపంచాయతీ ప్రజలు.**
- **పర్యావరణాన్ని కాపాడండి, రైతులను రక్షించండి.**
- **ఇసుక లారీలు నడిస్తే ఈ దారి, రైతుల మెడకు ఉరి.**
- **ధనార్జన మీదేనా మీ ధ్యాస, పట్టదా మీకు రైతుల గోస.**
- **పర్యావరణాన్ని, భూగర్భ జలాలను కాపాడాలని పిలుపు.**

**నవంబర్ 27 డిడి 9 వార్త వెంకటాపురం.**

వెంకటాపురం మండలం మొరవాని గూడెం గ్రామంలో.. రైతులు వ్యవసాయ పనులకు ఉపయోగించే దారి గుండా ఇసుక లారీలు రాత్రి అనక, పగలనకా తిరగడం వలన ,తమ పంటలు దుమ్ము వలన నాశనం అవుతున్నాయని, దీనికి ప్రత్యామ్నాయంగా ఏర్పాట్లు చేయాలని, అధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకున్న పట్టించుకోవట్లేదని.. నిరాహార దీక్షకు దిగిన మొర్రవానిగూడెం గ్రామపంచాయతీ ప్రజలు. అదేవిధంగా ఇసుక ర్యాంపుల్లో మాన్యువల్ గా కాకుండా.. భారీ యంత్రాలతో ఇసుకను తీస్తున్నారని దీనివలన భూగర్భ జలాలు అడుగంటుతున్నాయని.. ఒకప్పటిలా కాకుండా పంటలకు నీటి సమస్య ఏర్పడుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇసుక లారీలు ఈ దారి నుంచి నడిస్తే రైతుల మెడకు ఉరి అని ఫ్లెక్సీలు పట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. పర్యావరణాన్ని కాపాడండి రైతులను రక్షించాలంటూ నినాదాలు చేశారు. గోదావరిలో భారీ యంత్రాలతో ఇసుక అక్రమ తవ్వకాలు ఆపాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. ఇకనైనా ఈ సమస్యలపై అధికారులు, ప్రభుత్వం దృష్టి సారించాలని లేనియెడల ఉద్యమ రూపంలో తమ కార్యచరణ ఉంటుందని మొర్రవానిగూడెం గ్రామపంచాయతీ ప్రజలు తెలిపారు.











# బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన మానె రామకృష్ణ

- **పట్టణ అభివృద్ధికి కట్టుబడి ఉన్నా**
- **సర్పంచ్‌గా ప్రజలు ఆశీర్వదిస్తే భద్రాచలాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతా -- మానె రామకృష్ణ వెల్లడి**



**భద్రాచలం, నవంబర్ 27 ( డిడి9 వార్త )**

భద్రాచలం మేజరు గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థి మానె రామకృష్ణ గురువారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు. ముందుగా అంబేద్కర్ సెంటర్లోని బీఆర్ఎస్ కార్యాలయంలో సమావేశమైన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ర్యాలీగా బయలుదేరి స్థానిక ఎంపీడీవో కార్యాలయంకు చేరుకొని నామినేషన్ దరఖాస్తును అధికారులకు అందజేశారు. భద్రాచలం మేజరు గ్రామ పంచాయతీలో మొత్తం 20 వార్డులుండగా సర్పంచ్ స్థానం ఎస్టీ జనరల్‌కు రిజర్వు అయ్యింది. దీంతో నామినేషన్ దాఖలు చేసిన మానె రామకృష్ణ తన గెలుపుపై ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ప్రబోద్‌కుమార్, ఆకోజు సునీల్, మాజీ జడ్పీటీసీ గుండు శరత్, ఇతర నాయకులు పాల్గొన్నారు.

**ప్రజలు ఆశీర్వదిస్తే పట్టణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతా**

**- మానే రామకృష్ణ వెల్లడి**

నామినేషన్ దాఖలు చేసిన అనంతరం మానే రామకృష్ణ మాట్లాడుతూ ప్రజలు తనను ఆశీర్వదిస్తే భద్రాచలం పట్టణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతానని వెల్లడించారు. ప్రపంచ ప్రసిద్ధిగాంచిన భద్రాచల రామ క్షేత్రంకు మరింత ప్రాచుర్యం కల్పించేందుకు తన వంతు శాయాశక్తులా ప్రయత్నిస్తానన్నారు. పట్టణంలో ఉన్న 20 వార్డులలో రహదారుల, డ్రైన్ల సమస్యలను పరిష్కరించి వీధి వీధిలో విద్యుత్ వెలుగులను నింపుతానన్నారు. పారిశుద్ధ్య సమస్యను పరిష్కరించి డంపింగ్ యార్డ్ ను ఏర్పాటు చేసి పట్టణాన్ని ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకుంటానన్నారు. ప్రజా దర్బారు నిర్వహించి, తక్షణమే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని వెల్లడించారు. పట్టణ బ్యూటిఫికేషన్ లో భాగంగా మరిన్ని పార్కులు ఏర్పాటు చేసి ఆహ్లాదకర వాతావరణన్ని నెలకొల్పుతామన్నారు. గిరిజన,గిరిజనేతరులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా శాంతియుత వాతావరణంలో పట్టణాన్ని నిలిపేందుకు కృషి చేస్తానన్నారు. తాగునీటి సమస్య లేకుండా చూస్తానని, వరదల సమయంలో స్లీసులు లీక్ కాకుండా పటిష్ట చర్యలకు మాస్టర్ ప్లాన్ చేస్తామని వెల్లడించారు. విద్య, వైద్య, విద్యుత్తు సమస్యలు లేకుండా చూస్తానన్నారు. అదేవిధంగా యువతకు క్రీడ అభివృద్ధికి చేయూతనిస్తానన్నారు. నిరుద్యోగులకు గ్రంథాలయాన్ని మరింత అభివృద్ధి పరిచి వారి ఉపాధి,ఉద్యోగ అవకాశాలకు చర్యలు తీసుకుంటానన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో టెంపుల్ సిటీ అభివృద్ధికి బీజం పడిందని ఆయన గుర్తు చేశారు.



# ఘనంగా సూర్యకిరణ్ జన్మదిన వేడుకలు

**బోడుప్పల్,నవంబర్ 27,(డిడి9 వార్త)**

బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అంబేద్కర్ విగ్రహం వద్ద తుంగతుర్తి ఎమ్మెల్యే మందులా స్యామ్యూల్ కుమారుడు సూర్యకిరణ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమంలో పాల్గొన్న బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ కార్పొరేటర్ బొమ్మక్ కళ్యాణ్ కుమార్ సూర్యకిరణ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు సామాజిక సేవ, ప్రజా కార్యక్రమాల పట్ల యువత చూపుతున్న ఆసక్తిని అభినందిస్తూ, భవిష్యత్తులో సూర్యకిరణ్ ప్రజలకు మరింత సాన్నిహితంగా సేవచేయాలనే ఆకాంక్ష వ్యక్తం చేసారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారందరూ అంబేద్కర్ విగ్రహానికి పుష్పాంజలి అర్పించి, ప్రజాసేవా విలువలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు, అభిమానులు, యువత అధిక సంఖ్యలో హాజరై సూర్యకిరణ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.





# భద్రాద్రిలో మేజర్ పంచాయతీ పోరు

- **కాంగ్రెస్, టీఆర్ఎస్, టీడీపీ-జనసేన అభ్యర్థుల నామినేషన్ల హోరు**
- **భద్రాద్రి లో హీట్ పెంచుతున్న పంచాయతీ పోరు**
- **కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి నామినేషన్ వేసిన పూనెం కృష్ణం దొర**
- **ర్యాలీ గా వెళ్ళి నామినేషన్ లు దాఖలు చేసిన అభ్యర్థులు**
- **భద్రాద్రిలో నామినేషన్లు హోరు**

**భద్రాచలం నవంబర్ 27 ( డిడి 9 వార్త )**

చివరగా భద్రాచలం మేజర్ గ్రామపంచాయతీ కి 2013 లో ఎన్నికలు జరగగా 2018 సంవత్సరంలో పదవి కాలం ముగిసింది. సుమారు 8 సంవత్సరాల తర్వాత భద్రాచలం మేజర్ గ్రామపంచాయతీ కి ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అవ్వడంతో భద్రాద్రిలో నామినేషన్ల షురూ ప్రారంభం అయింది. గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా మొదటి విడత పోలింగ్ జరిగే స్థానాలకు గురువారం నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రారంభమైంది. ఈ మేరకు అధికారులు పూర్తి ఏర్పాట్లు చేశారు. ఈ నామినేషన్ల ప్రక్రియ 29వ తేదీ సాయంత్రం 5 గంటలకు పూర్తి అవుతుంది. ఆ తర్వాత మూడు రోజులపాటు నామినేషన్ల పరిశీలన ,అభ్యంతరాల , స్వీకరణ నామినేషన్ల తిరస్కరణ , ఉపసంహరణ కార్యక్రమాలు నిర్వహించి డిసెంబర్ 3 వ తేదీన బరిలో నిలిచే అభ్యర్థుల జాబితాను ప్రకటిస్తారు.

ఈ నేపథ్యంలో గురువారం పట్టణంలో సర్పంచ్ పదవికి , వార్డ్ మెంబర్ కు నామినేషన్ ల ప్రకియ జోరందుకుంది. ఈ క్రమంలో భద్రాచలం మేజర్ గ్రామ పంచాయతీ అభ్యర్థిగా కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి పూనెం కృష్ణం దొర స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు. ముందుగా స్థానికంగా ఉన్న ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుండి కాంగ్రెస్ కార్యకర్తలు ర్యాలీగా బయలుదేరి స్థానిక ఎంపీడీవో కార్యాలయం కు చేరుకొని నామినేషన్ దరఖాస్తును అధికారులకు అందజేశారు. భద్రాచలం మేజర్ గ్రామపంచాయతీలో మొత్తం 20 వార్డులు ఉండగా మొదటి వార్డులో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి గుండెపల్లి హనుమంతరావు వార్డు మెంబర్ గా, రెండవ వార్డులో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి బొంబోతుల రాజీవ్ వార్డు మెంబర్ గా , మూడో వార్డులో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి బొంత రమణ వార్డు మెంబర్ గా, ఏడవ వార్డులో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి నర్రా రాము వార్డు మెంబర్ గా, అలాగే పదవ వార్డులో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి నిట్ట రాజు వార్డు మెంబర్ గా, 16వ వార్డులో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి రత్నం కవిత వార్డు మెంబర్ గా నామినేషన్లు దాఖలు చేశారు. రెండవ వార్డ్ లో టిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి రేపాక పూర్ణ వార్డు మెంబర్ గా అలాగే ఏడో వార్డులో టిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి కావూరు గోపి వార్డు మెంబర్ గా నామినేషన్ దాఖలు చేశారు 14వ వార్డులో స్వతంత్ర అభ్యర్థిగా యలమల అశోక్ నామినేషన్ దాఖలు చేయడం జరిగినది. అలాగే తెలుగుదేశం పార్టీ , జనసేన పార్టీ పొత్తులో భాగంగా ఏడవ వార్డులో టిడిపి జనసేన పార్టీలు బలపరిచిన అభ్యర్థి అక్కల జ్యోతి వార్డు మెంబర్ గా, అలాగే ఆరవ వార్డులో టిడిపి జనసేన పార్టీలో బలపరిచిన అభ్యర్థి అబ్బినేని వినీల లు వార్డు మెంబర్ గా నామినేషన్ దాఖలు చేశారు.



ఈ కార్యక్రమంలో కాంగ్రెస్, బి ఆర్ ఎస్, టీడీపీ, జనసేన పార్టీల నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.



# మేడారం మహా జాతర కు మణుగూరు నుండి ప్రత్యేక బస్సులు...

- **ప్రజలు భక్తులు సద్వినియోగం చేసుకోవాలని డి ఎమ్ సూచన..**

**మణుగూరు.నవంబర్27 (డి డి 9వార్త) :**

2026 జనవరి 28 నుండి 31వరకు మేడారంలో జరిగే సమ్మక్క సారలమ్మ తల్లుల మహా జాతర కు భక్తుల సౌకర్యార్థం మణుగూరు డిపో నుండి ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసినట్టు డిపో మేనేజరు కె. శ్యామ్ సుందర్ గురువారం ఒక ప్రకటన లో తెలిపారు. ఈ ప్రత్యేక బస్సులు ఈనెల 30వ తేదీ నుంచి ప్రతీ రోజూ ఉదయం 6.30గంటలకు,మధ్యాహ్నం 12.30గంటలకు బయలుదేరి మేడారం అమ్మవారి గద్దెల వద్దకు చేరుతాయని ఆయన తెలిపారు. మణుగూరు,అశ్వాపురం, పినపాక, కరకగూడెం మండలాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.